గ్రూప్-3 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- కలెక్టర్ సత్యప్రసాద్
- జిల్లాలోని పరీక్ష కేంద్రాల పరిశీలన

కొడిమ్యాల: నాచుపల్లిలోని జేఎన్‌టీయూ పరీక్ష కేంద్రంలో అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల, నవంబర్ 16: జిల్లాలో ఈనెల 17, 18వ తేదీల్లో నిర్వహించే గ్రూప్–3 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ సత్యప్రసాద్ తెలిపారు. జిల్లాలోని పలు పరీక్ష కేంద్రాలను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులందరూ సమన్వయంతో పని చేసి పారదర్శకంగా పరీక్షలను నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రంలోని ప్రతి హాల్‌లో 24 మంది అభ్యర్థులకు సీటింగ్ అరేంజ్‌మెంట్, నిబంధనల మేరకు చేయాలన్నారు. కిటికీలు, కాంపౌండ్ వాల్ వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి పంపించాలన్నారు. గది నంబర్, తాగునీరు, టాయ్‌లెట్లు ఎక్కడ ఉన్నాయో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో 10,656 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానుండగా, 34 కేంద్రాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. హాల్ టికెట్‌లో ఫొటో సరిగ్గా లేకపోతే అభ్యర్థి 3 పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, గెజిటెడ్ అధికారి లేదా చివరన చదివిన విద్యాసంస్థ ప్రిన్సిపాల్ సంతకంతో తీసుకువచ్చి పరీక్షా హాల్లో ఇన్విజిలేటర్‌కు అప్పగించాలన్నారు. అభ్యర్థులు నిబంధనలు పాటించాలని కోరారు. కలెక్టర్ వెంట ఆర్డీవో మధు సూదన్, సూపరింటెండెంట్లు, తదిరులున్నారు.

గ్రూప్–3 పరీక్ష కేంద్రాల తనిఖీ

మల్యాల, నవంబర్ 16: మల్యాల ఎక్స్ రోడ్ చౌరస్తాలో గల ఎస్ఎస్‌వీ పాఠశాలలో గ్రూప్–3 పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయగా కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ గౌతమ్‌రెడ్డి వేర్వేరుగా పరిశీలించారు. అభ్యర్థులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని, నిబంధనలను పాటించాలని పాఠశాల యాజమాన్యానికి సూచించారు. ఇక్కడ జడ్పీ సీఈవో రఘువరన్, ఎంపీడీవో స్వాతి, ఎంపీవో ప్రవీణ్, తదితరులున్నారు.

కొడిమ్యాల, నవంబర్ 16: గ్రూప్–3 పరీక్షలు పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. మండలంలోని నాచుపల్లి జేఎన్‌టీయూలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని శనివారం ఆయన పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించిన ద్వారాల ద్వారానే విద్యార్థులను లోపలికి అనుమతించాలని సూచించారు. ప్రవేశ గేట్ల వద్ద హాల్ టికెట్ నంబర్లు తెలిపేలా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. కళాశాలలో ఇన్విజిలేటర్లకు నిర్వహిస్తున్న శిక్షణను పరిశీలించారు. అనంతరం గంగారం తండాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. తేమ వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి, రైస్‌మిల్లులకు తరలించాలన్నారు. ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కాగా, రైతులు గన్నీ సంచులు త్వరగా తెప్పించాలని, లారీల కొరత లేకుండా చూడాలని కలెక్టర్‌కు విన్నవించారు. కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, డీఆర్డీవో రఘువరన్, జేఎన్‌టీయూ ప్రిన్సిపాల్ ప్రభాకర్, తహసీల్దార్ రమేశ్, ఎంపీడీవో స్వరూప, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వేకు ప్రజలు సహకరించాలి

ఆలయానికి వస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

- రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్
- కొండగట్టులో ప్రత్యేక పూజలు

మల్యాల, నవంబర్ 16: సమగ్ర సర్వేకు ప్రజలు సహకరించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. శనివారం వేకువజామున కొండగట్టుకు మంత్రితో పాటు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రాగా, ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయ ప్రాకార మండపంలో తీర్థప్రసాదాలు అందజేసి అర్చకులు ఆశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు శేష వస్త్రంతో సత్కరించారు. అనంతరం ఆలయ అతిథి గృహంలో మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకరులతో మాట్లాడుతూ, సమగ్ర సర్వేకు ప్రజలు సహకరిస్తేనే అర్హులకు సంక్షేమ ఫలాలు అందుతాయని తెలిపారు. కొండగట్టు ఆలయం చుట్టూ గిరిప్రదక్షిణ కార్యక్రమం చేపడుతున్నారని, పాదచారులకు ఇబ్బందులు తలెత్తకుండా తన సొంత నిధులు రూ. 2 లక్షలతో ప్రత్యేకంగా దారి ఏర్పాటు చేయిస్తానన్నారు. కార్యక్రమంలో జగిత్యాల డీఎస్పీ రఘుచందర్, సీఐ నీలం రవి, ఎస్ఐ నరేశ్, ఏఈవో అంజయ్య, పర్యవేక్షకులు హరిహరనాథ్, సునీల్‌గౌడ్, నీల చంద్రశేఖర్, స్థానాచార్యులు కపీందర్, ప్రధాన అర్చకుడు వకుళాభరణం రఘు, ఉపప్రధాన అర్చకుడు చిరంజీవస్వామి, నాయకులు ఆనందరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఆదిరెడ్డి, ప్రతాప్, జీవన్‌రెడ్డి, ముత్యం శంకర్, హరినాథ్, సతీశ్‌రెడ్డి, నరసింహారెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, కిషన్ రెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్యానికి సర్కారు ప్రాధాన్యం

జగిత్యాల, నవంబర్ 16: రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన విద్య, వైద్య అందించడానికి కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని పురాణిపేట ఉన్నత పాఠశాలలో రూ.13.5 లక్షలతో సైన్స్‌ల్యాబ్ నిర్మాణ పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. జగిత్యాల మహిళా డిగ్రీ కళాశాలకు రూ.5 కోట్లతో నూతన భవనం, తరగతి గదులు మంజూరయ్యాయన్నారు. బీర్‌పూర్ కేజీబీవీ ప్రారంభం విషయంలో జాప్యం జరగడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి–లక్ష్మణ్, కమిషనర్ చిరంజీవి, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, కౌన్సిలర్ పులి రమ, మాస్టర్ రాజయ్య, ఏఈ ధనుంజయ్, కో–ఆప్షన్ సభ్యుడు శ్రీనివాస్, ఎంఈవో భీమయ్య, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ రావు, కౌన్సిలర్ కోరే గంగమల్లు, నాయకులు బట్టు సుధాకర్, వీరబత్తిని శ్రీనివాస్, కొలగాని సత్యం, పుల్ల మల్లయ్య, ప్రభాత్ సింగ్ ఠాగూర్, కత్రోజ్ గిరి, గట్టు రాజు, రంగు మహేశ్, ఏనుగుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

సారంగాపూర్, నవంబర్ 16: బీర్‌పూర్ మండలం తాళ్లధర్మారం గ్రామానికి చెందిన నారపాక ఆశయ్య కూతురు స్నేహ వివాహం ఆదివారం నిశ్చయించారు. నిరుపేద కుటుంబం కాగా, విషయం మాజీ సర్పంచ్ నారపాక రమేశ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. శనివారం ఆయన రూ. 10 వేలు అందజేశారు.

యువకుడి ఆత్మహత్య

వెల్గటూర్, నవంబర్ 16: స్తంభంపల్లి గ్రామానికి చెందిన జక్కుల మహేందర్ (35) పెళ్లి కావడం లేదనే మనస్తాపంతో శుక్రవారం రాత్రి పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మహేందర్ అన్న జక్కుల రాజేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఉమాసాగర్ తెలిపారు.

మల్లాపూర్‌లో దొంగల బీభత్సం

మల్లాపూర్, నవంబర్ 16: మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద గల రెండు జ్యువెల్లరీ దుకాణాలు, ఓ తాళం వేసిన ఇంట్లో శనివారం వేకువజామున గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బెజ్జరపు గంగాధర్, తుమ్మనపల్లి శ్రీనివాస్‌కు సంబంధించిన దుకాణాల్లో వేకువజామున కొందరు గుర్తు తెలియని వ్యక్తులు షెటర్లను పదునైన ఆయుధాలతో పగలగొట్టి లోపలికి చొరబడ్డారు. సామగ్రిని ధ్వంసం చేసి, చోరీకి పాల్పడినట్లు తెలిపారు. కొద్ది దూరంలో ఉన్న నాయిని సురేశ్ ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లోని సామగ్రిని చిందరవందరగా పడేశారు. ఈ ఘటనలో సుమారు 34 తులాల వెండి వస్తువులతో పాటు, విలువైన సామగ్రిని దొంగలు అపహరించుకెళ్లినట్లు తెలిపారు. ఘటనా స్థలాన్ని మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి, ఎస్ఐ కిరణ్‌కుమార్ పరిశీలించి, వివరాలను సేకరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

కోరుట్లలో సినీ ఫక్కీలో చోరీ

- స్కూటీలో ఉంచిన రూ. లక్ష తస్కరించిన దుండగులు

కోరుట్ల, నవంబర్ 16: కోరుట్లలో సినీ ఫక్కీలో శనివారం చోరీ జరిగింది. స్థానికులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన వెంకటరమణ కోరుట్లలోని ఎస్బీఐ మేన్ బ్రాంచ్ నుంచి రూ. లక్ష డ్రా చేసి తన స్కూటీ ముందు డిక్కీలో ఉంచాడు. బ్యాంకు పక్క సందులో గల గాంధీరోడ్డులోని పిన్నంశెట్టి ఆనంద్ కిరాణ షాపులో సరుకులు కొనుగోలు చేసేందుకు వెళుతూ రహదారి పక్కన స్కూటీని నిలిపి ఉంచాడు. బ్యాంకు నుంచి వెంకటరమణ కదలికలను గమనిస్తున్న ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు అతన్ని వెంబడిస్తు వచ్చారు. స్కూటీని పార్కు చేసిన ప్రాంతంలో ఓ వ్యక్తి స్కూటీకి అడ్డుగా నిలువగా టోపీ ధరించిన మరో వ్యక్తి డిక్కీలోంచి డబ్బులు తస్కరించాడు. ఇద్దరు కలిసి తమ వెంట తెచ్చుకున్న పల్సర్ బైక్‌పై పారిపోయారు. ఈతతంగం అంతా పక్కనే ఉన్న సీసీ కెమెరాలో రికార్డు కాగా, పోలీసులు సీసీ పుటేజీ ఆధారంగా నిందితులను పట్టుకునే పనిలో నిమగ్నమయ్యారు.

కొండగట్టు అంజన్నను దర్శించుకున్న సుడా చైర్మన్

మల్యాల, నవంబర్ 16: కొండగట్టు ఆంజనేయస్వామిని శనివారం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి దర్శించుకున్నారు. ఈ క్రమంలో సుడా చైర్మన్ నరేందర్‌రెడ్డికి ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికి, స్వామి వారికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఆలయ ప్రాకార మండపంలో తీర్థప్రసాదాలు అందజేసి అర్చకులు ఆశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు శేషవస్త్రంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకుడే హరిహరనాథ్, ఆలయ ఇన్‌స్పెక్టర్ రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యాయుల చంద్రశేఖర్, ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న పురాణ ప్రవచనం

ధర్మపురి, నవంబర్ 16: ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలోని శేషప్ప కళావేదికపై శనివారం నిర్వహించిన పురాణ ప్రవచనం భక్తులను ఆకట్టుకున్నది. ధర్మపురికి చెందిన పాలెపు చంద్రశేఖర శర్మ పురాణ ప్రవచనం వినిపించారు.

స్వగ్రామానికి చేరిన మహిళ మృతదేహం

కథలాపూర్, నవంబర్ 16: కథలాపూర్ మండలం అంబారిపేట గ్రామానికి చెందిన ఎన్నమనేని సుప్రియ (35) ఈనెల 11న దుబాయ్‌లో మృతి చెందగా, మృతదేహం శనివారం ఇంటికి చేరింది. దీంతో బంధువులు, కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి. సుప్రియకు భర్త శ్రీనివాస్ రావు, కూతురు దీక్ష, కుమారుడు ప్రణవ్ ఉన్నారు.

కొనుగోలు కేంద్రాల సందర్శన

కోరుట్ల రూరల్, నవంబర్ 16: మండలంలోని ధర్మారం, ఐలాపూర్ గ్రామాల్లో సన్నవడ్ల కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు శనివారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొంతం రాజం, గంగాధర్‌గౌడ్, రంజిత్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, సత్యనారాయణగౌడ్, సాగర్‌రెడ్డి, రమేశ్, మల్లారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

వాగ్దేవి పాఠశాలలో లీడ్ వర్క్‌షాప్

మల్యాల, నవంబర్ 16: మండల కేంద్రంలోని వాగ్దేవి పాఠశాలలో విద్యార్థులు నేర్చుకున్న పాఠ్యాంశాల నుంచి పలు ప్రదర్శనలను రూపొందించి పాఠశాల ఆవరణలో లీడ్‌వర్క్‌షాప్ పేరుతో సైన్స్‌ఫెయిర్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు రూపొందించిన పలు అంశాలను తల్లిదండ్రులు తిలకించారు. పాఠశాల చైర్మన్ నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

మేడిపల్లి, నవంబర్ 16: తొంబర్‌రావుపేట గ్రామానికి చెందిన నల్ల సత్తమ్మకు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం మంజూరైంది. కాగా, శనివారం కాంగ్రెస్ నాయకులు చెక్కు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మామిడి రాజశేఖర్‌రెడ్డి, సంగ చిన్న మల్లయ్య, బద్దం రాజారాం, దుబాక రాజం, కొలిపాక రాజం తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

సారంగాపూర్, నవంబర్ 16: రేచపల్లి గ్రామానికి చెందిన పోగుల లత ఇటీవల మృతిచెందగా, బాధిత కుటుంబాన్ని శనివారం ప్రజాసంఘాల, హక్కుల సంఘాల ప్రతినిధులు పరామర్శించారు. ఇక్కడ పౌర హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మాదవ కుమారస్వామి, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు చుక్క గంగారెడ్డి, చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కోకన్వీనర్ శ్రీదేవి వోటర్కర్, రాష్ట్ర నాయకురాలు శ్రీదేవి, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్గొండ పద్మ, పౌర హక్కుల సంఘం నేతలు పుల్ల సుచరిత, బొడ్డుపెల్లి రవి, కడ రాజన్న, రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు మునిమడుగుల మల్లన్న, దళిత లిబరేషన్ ఫ్రంట్ పెద్దపెల్లి జిల్లా కన్వీనర్ రామిల్ల బాపు, ప్రజాఫ్రంట్ జిల్లా కో–కన్వీనర్ గాండ్ల మల్లేశం, నాయకుడు గుమ్మడి కొమురయ్య, తదితరులున్నారు.

సింగిల్ విండో చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం

సారంగాపూర్, నవంబర్ 16: కోనాపూర్ పీఏసీఎస్ చైర్మన్ గురునాథం మల్లారెడ్డిపై శనివారం జిల్లా సహకార సంఘ అధికారికి అవిశ్వాస తీర్మాన పత్రాన్ని అందజేశారు. సంఘ చైర్మన్‌గా ఎన్నికైన నాటి నుంచి సంఘం లావాదేవీల లెక్కలు చెప్పలేదని, తమ అనుమతి లేకుండా సంఘం సేవింగ్ ఖాతా నుంచి నగదు డ్రా చేసుకుని సొంతానికి వాడుకున్నారని, సంఘ భవన నిర్మాణంలో అవకతవకలు జరిగినట్లు అవిశ్వాస తీర్మానంలో సభ్యులు పేర్కొన్నారు. చైర్మన్ మల్లారెడ్డిపై అవిశ్వాస తీర్మాణాన్ని ఆమోదిస్తున్నట్లు సంఘం సభ్యులు గంగధరి మంగమ్మ, మసర్తి దుబ్బయ్య, సామల్ల గంగాధర్, పంగ రెడ్డి, బానోతు శాంతమ్మ, అత్తినేని రాజవ్వ, పంగ లక్ష్మి, పాతూరి బుచ్చిరెడ్డి, తోడేటి శేఖర్ గౌడ్ పేర్కొంటు జిల్లా సహకార సంఘ అధికారికి అవిశ్వాస తీర్మాన పత్రాన్ని అందజేశారు.

పేరెంట్స్ కమిటీ మెంబర్‌గా శంకర్

రాయికల్, నవంబర్ 16: చొప్పదండి నవోదయ విద్యాలయంలో శనివారం ప్రిన్సిపాల్ మంగతాయారు అధ్యక్షతన పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. పేరెంట్స్ కమిటీ మెంబర్ ఎన్నికలు నిర్వహించగా రాయికల్‌కు చెందిన కాయితి శంకర్‌ను పేరెంట్స్ కమిటీ మెంబర్‌గా ఎన్నుకున్నారు. శంకర్‌ను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పేరెంట్స్ అభినందించారు.

పాఠశాలకు ప్రొజెక్టర్ అందజేత

రాయికల్, నవంబర్ 16: అయోధ్య ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు హైదరాబాద్‌లో ఉంటున్న ముస్కు చంద్రశేఖర్ రెడ్డి ప్రొజెక్టర్‌ను శనివారం అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అమరేందర్, తాజా మాజీ ఉపసర్పంచ్ ఏనుగు రవీందర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

మల్లాపూర్, నవంబర్ 16: గ్రామాల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని డీసీవో మనోజ్‌కుమార్ ఆదేశించారు. మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన తనిఖీ చేశారు. అనంతరం పీఏసీఎస్ కార్యాలయాన్ని సందర్శించగా, ఆయనను అధ్యక్షుడు నర్సారెడ్డి సన్మానించారు.

ఆత్మీయ సత్కారం

మారుతీనగర్, నవంబర్ 16: మెట్‌పల్లి మార్కెట్ కమిటీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన కూన గోవర్ధన్‌తో పాటు టీపీసీసీ డెలిగేట్ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్‌రావుకు శనివారం నియోజకవర్గ మున్నూరుకాపు యువజన సంఘాల సభ్యులు ఆత్మీయ సత్కారం చేశారు. మున్నూరుకాపు యువజన సంఘాల అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా యూత్ సభ్యులు రమేశ్ పటేల్, శంకర్, పవన్, నరేశ్, లక్ష్మారెడ్డి, గంగారెడ్డి, శ్రీనివాస్, భాస్కర్, రవి, నరేందర్, భూమారెడ్డి, రూపేశ్, పోశెట్టి, మధు, గంగరాజం తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు లేకుండా చర్యలు

మెట్‌పల్లి, నవంబర్ 16: ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ బీఎస్ లత తెలిపారు. మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆమె పరిశీలించారు. ధాన్యం కొనుగోలు చేస్తున్న తీరును కేంద్రం సిబ్బంది, రైతులను అడిగి తెలుసుకున్నారు. తూకం వేసిన ధాన్యం రైస్‌మిల్లులకు తరలించాలని, కొనుగోళ్లలో జాప్యం చేయవద్దని ఆదేశించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన కూన గోవర్ధన్ అదనపు కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఆర్డీవో శ్రీనివాస్, రెవెన్యూ, మార్కెట్ కమిటీ, విశాల సహకార సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్, నవంబర్ 16: ధాన్యం కొనుగోళ్లు సజావుగా చేపట్టాలని అదనపు కలెక్టర్ బీఎస్ లత సూచించారు. మెట్‌పల్లి మండలం చౌలమద్ది, జగ్గసాగర్, ఆత్మనగర్, బండలింగాపూర్ గ్రామాల్లో శనివారం ఆమె ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన మిల్లులకు తరలించాలన్నారు. ఆర్డీవో శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ గోవర్ధన్, తహసీల్దార్ శ్రీనివాస్, తదితరులున్నారు.

నమస్తే తెలంగాణ
CLASSIFIED

WANTED HELPERS
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338958-AII

CERTIFICATES MISSING
★I Dasari Ravinder father of Dasari Rahul. Residence of housing Board Colony with H.NO: MIG-1-129. Karimnagar. I taken Certificates of my son 1) No property Certificate (No:CS/1121/23,29/1/26) 2). No earning certicate (NO: 15/1121/23,29/1/24) 3).Unemployment Certificate (NO: C5/1121/2023 29/124) from MRO officie Karimnagar. I lost this Certificates where I am travelling from Kamman to Busstand. If anyone found please handover to me M:98853448421.
NTW-17374

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

విదేశాల్లో ఉద్యోగావకాశాలకు ఇంటర్వ్యూలు

జగిత్యాల రూరల్, నవంబర్ 16: జిల్లా కేంద్రంలోని శుభమస్తు కన్వెన్షన్ హాల్‌లో గ్రీస్ దేశంలో, దుబాయ్‌లో బైక్ రైడర్స్, డెలివరీ బాయ్ ఉద్యోగాల భర్తీకి టామ్‌కామ్, జిల్లా ఎంప్లాయ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో శనివారం అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో టామ్‌కామ్ కంపెనీ జనరల్ మేనేజర్ నాగభారతి, జిల్లా ఎంప్లాయ్‌మెంట్ అధికారి సత్తమ్మ, టామ్‌కామ్ హెచ్‌ఆర్ ప్రశాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

జగిత్యాల, నవంబర్ 16: కాంగ్రెస్ రైతు పక్షపాత ప్రభుత్వమని, సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాలలోని 15వ వార్డులో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించి, మాట్లాడారు. 15వ వార్డులో ఐదేళ్లలో రూ.3 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. టీఆర్‌నగర్‌లో రూ.5 కోట్లతో స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌కు త్వరలో భూమిపూజ చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి–లక్ష్మణ్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, కౌన్సిలర్ తోట మల్లికార్జున్, ఏవో శ్రీనివాస్, టీఎంసీ రజిత పాల్గొన్నారు.

సహకార వారోత్సవాలు

జగిత్యాల రూరల్, నవంబర్ 16: జగిత్యాలలోని అన్నపూర్ణ మండల మహిళా సహకార సమాఖ్య కార్యాలయంలో శనివారం సహకార వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఐకేపీ అధికారి మాణిక్ రెడ్డి, జిల్లా సహకార కార్యాలయ సూపరింటెండెంట్ సుజాత, ఏపీఎం గంగాధర్, సీసీలు గంగారం, రవీందర్, శ్రీనివాస్, మరియా, విద్యాసాగర్, మండల అధ్యక్షురాళ్లు మారు సత్తవ్వ, గంగాభవాని, కార్యదర్శులు శ్రీలత, జమున, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల పొలంబాట

సారంగాపూర్, నవంబర్ 16: బీర్‌పూర్ మండలం నర్సింహులపల్లి, కందెనకుంట, మంగెళ గ్రామాల్లో శనివారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో రైతులకు విద్యుత్ ప్రమాదాల నివారణ కోసం అధికారులు పలు సూచనలు చేశారు. ప్రతి రైతు తప్పనిసరిగా బావుల వద్ద ఉన్న స్టార్టర్ బాక్స్‌కు కెపాసిటర్‌ను బిగించుకోవాలన్నారు. దీంతో మోటర్, ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోకుండా ఉంటుందన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ నీరు వచ్చేలా కెపాసిటర్ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమాల్లో విద్యుత్ శాఖ సహాయ అసిస్టెంట్ ఇంజినీర్ శ్రీనివాస్, నాయకులు, రైతులు ఎడ్ల సుశిన్, చిక్కుల్ల చంద్రయ్య, రిక్కల ప్రభాకర్, నరేందర్, తిరుపతి, బాలయ్య, మల్లారెడ్డి, రాజన్న, వెంకటేశ్, పెద్ద మల్లయ్య, విద్యుత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సోషల్ ఆడిట్ బహిరంగ చర్చ వేదిక

సారంగాపూర్, నవంబర్ 16: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ బృందం చేపట్టిన తనిఖీ నివేదికలపై శనివారం అధికారులు బహిరంగ చర్చ వేదిక నిర్వహించారు. మండలంలో చేపట్టిన ఉపాధి పనుల వివరాలను తనిఖీ బృందం సభ్యులు చదివి వినిపించారు. కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డీవో మదన్‌మోహన్, అసిస్టెంట్ డీవీవో దేవేందర్ రెడ్డి, ఎంపీడీవో చౌడారపు గంగాధర్, ఎస్ఆర్‌పీ, డీఆర్‌పీ, అంబుడ్స్‌మెన్ పాల్గొన్నారు.

వివాహ వేడుకకు చల్మెడ హాజరు

మేడిపల్లి, నవంబర్ 16 : మేడిపల్లి మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన గాజుల రాజరెడ్డి–లావణ్య దంపతుల కూతురు పూజిత వివాహ వేడుకల్లో భాగంగా శనివారం హల్దీ కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకకు బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై పూజితను ఆశీర్వదించారు. ఆయన మాజీ ప్రజాప్రతినిధులు కాచర్ల సురేశ్, ఆదె లక్ష్మీరాజం, చెన్నమనేని రమ్య, అజిత్‌రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, నాయకులు నలువాల వెంకటేశ్, ఏనుగు మోహన్‌రెడ్డి, దశరథం, నరేశ్, రాజేశ్, రమేశ్, తదితరులున్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మేడిపల్లి, నవంబర్ 16: మేడిపల్లి మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన బండ్ల గంగారాం, భీమారం మండలం కమ్మరిపేట గ్రామానికి చెందిన వన్నెల సంజీవ్, జవ్వాజి జలంధర్, మన్నెగూడెంకు చెందిన కొండ కిషన్‌గౌడ్ ఇటీవల మృతిచెందారు. బాధిత కుటుంబసభ్యులను శనివారం బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. ఆయన వెంట మాజీ ప్రజాప్రతినిధులు సురేశ్, లక్ష్మీరాజం, రవీందర్‌రావు, రమ్య, అజిత్‌రావు, తదితరులున్నారు.

పూర్వ విద్యార్థుల ఔదార్యం

మెట్‌పల్లి, నవంబర్ 16: పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాలకు 1979–80 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు శనివారం రూ. 16 వేలు విలువ చేసే సౌండ్ సిస్టమ్ అందజేశారు. అలాగే, ఈ విద్యా సంవత్సరం నుంచి ఎస్సెస్సీలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ.1116 చొప్పున నగదు బహుమతి అందజేస్తామని వ్యాపారవేత్తలు కోట గంగాధర్, వంగ మధు వేర్వేరుగా ప్రకటించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులైన ఎన్‌పీడీసీఎల్ మెట్‌పల్లి ఏడీఈ మనోహర్, అనిల్, గంగాధర్, హేమచందర్, రజీయొద్దీన్, రమణ, భూపాల్, రాజు, ప్రధానోపాధ్యాయుడు మధుచందర్ పాల్గొన్నారు.

వ్యవసాయ మోటర్, వైర్లు చోరీ

మెట్‌పల్లి రూరల్, నవంబర్ 16: మెట్‌పల్లి మండలం వెల్లుల్ల శివారులో ఎస్సారెస్పీ కాలువకు రైతు బడాల రాజేశ్ ఏర్పాటు చేసిన వ్యవసాయ మోటర్, విద్యుత్ తీగలను శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. అలాగే, ముకుందు రాజేశ్ తోటలో డ్రిప్‌కు అమర్చిన రూ. 5 వేల విలువైన గల ఫిల్టర్‌బుడ్డిని ఎత్తుకెళ్లారు. కొమ్ముల రాజేశ్‌కు చెందిన రెండు వ్యవసాయ మోటర్ల నుంచి స్టార్టర్‌కు అనుసంధానించిన రూ. 5 వేల విలువైన కాపర్ వైర్లను కత్తిరించుకెళ్లారు. శనివారం ఉదయం రైతులు వచ్చి చూడగా, చోరీ జరిగినట్లు గుర్తించారు. అలాగే, పదిహేను రోజుల క్రితం కాటిపెల్లి నారాయణకు చెందిన పాతరేగడి ప్రాంతంలోని ఎస్సారెస్పీ కాలువకు అమర్చిన వ్యవసాయ మోటర్ చోరీకి గురైంది. నెల క్రితం 30 మంది రైతులకు చెందిన వ్యవసాయ మోటర్ల నుంచి స్టార్టర్లకు అనుసంధానం చేసిన కాపర్‌వైర్లు చోరీకి గురయ్యాయి. తరచూ దొంగతనాలకు పాల్పడుతున్న వారిని పోలీసులు పట్టుకోవాలని రైతులు కోరుతున్నారు.

గ్రూప్-3 పరీక్ష కేంద్రాల పరిశీలన

కోరుట్ల, నవంబర్ 16: పట్టణంలో ఏర్పాటు చేసిన గ్రూప్–3 పరీక్ష కేంద్రాలను శనివారం అదనపు ఎస్పీ భీంరావు, మెట్‌పల్లి డీఎస్పీ రాములు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. అభ్యర్థుల సౌకర్యం కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని కొత్త బస్టాండు, నంది చౌరస్తా ప్రాంతంలో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేసినట్లు సీఐ సురేశ్‌బాబు తెలిపారు.

తల్లిదండ్రుల కమిటీ సమావేశం

మల్లాపూర్, నవంబర్ 16: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ సమావేశం నిర్వహించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలు, ఇతర అంశాలపై సమావేశంలో చర్చించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భూమేశ్, తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షురాలు ఆకుల తేజశ్రీ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గోదావరికి హారతి

ధర్మపురి, నవంబర్ 16: ధర్మపురి క్షేత్రంలో గోదావరి మాతకు హారతి కార్యక్రమాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. మొదట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నుంచి మేళతాళాల మధ్య గోదావరి నది వరకు పండితులు, అర్చకులు, భక్తులు హరినామస్మరణ సంకీర్తనల మధ్య శోభాయాత్రగా చేరుకున్నారు. గోదావరి పుష్కరఘాట్లపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక వద్ద పండితులు గోదావరి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు, భక్తులతో కలిసి గోదావరి నదికి హారతి ఇచ్చారు. అనంతరం నదిలో కార్తీక దీపాలను వదిలి భక్తి ప్రవత్తులను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, వేదపండితుడు బొజ్జ రమేశ్‌శర్మ, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ సాధారణ సమావేశం

ధర్మపురి, నవంబర్ 16: ధర్మపురి పురపాలక సంఘంలో శనివారం చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది. పార్కింగ్ గేట్ల మరమ్మతులు, కమిషనర్ డిజిటల్ కీ అప్‌డేషన్, మున్సిపల్ వాహనాల రిపేర్లు, పలు వార్డుల్లో బోర్‌వెల్స్ రిపేర్లు, కొత్త మోటర్ల ఏర్పాటు, నర్సరీల అభివృద్ధి, కార్తీక పౌర్ణమి సందర్భంగా గోదావరిలో గజ ఈతగాళ్ల ఏర్పాటు, ఇతర ఖర్చులపై చర్చించి ఆమోదించారు. ఈ సమావేశంలో కమిషనర్ శ్రీనివాస్, మేనేజర్ గంగాధర్, టీపీవో శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ గంగాధర్, కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధుల మంజూరు

జగిత్యాల, నవంబర్ 16: జిల్లా కేంద్రంలోని సలీమా మసీద్ అభివృద్ధి పనులకు రూ.1.84 లక్షల విలువైన చెక్కును ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ శనివారం మసీద్ కమిటీ సభ్యులకు అందజేశారు. అలాగే, హమీదియా మసీద్‌లో అభివృద్ధి పనులకు రూ. 3,70,317 విలువైన చెక్కును మసీద్ కమిటీ సభ్యులకు చెక్కు అందజేశారు.

ఘనంగా వెంకన్న జాతర

కోరుట్ల రూరల్, నవంబర్ 16: వెంకటాపూర్ గ్రామ శివారులోని వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం వెంకన్న జాతర, రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తోట నారాయణ, కోరుట్ల మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు బోయినిపెల్లి సత్యంరావు, ఆలయ కమిటీ అధ్యక్షుడు కట్కం రాజేశ్, ఆలయ ఈవో విక్రమ్, ఎంపీడీవో వోదెల రామకృష్ణ, నాయకులు విఠల్, రవీందర్‌రెడ్డి, బర్కం నర్సయ్య, బాస చంద్రశేఖర్, రాజరెడ్డి, రమేశ్, మాజీ సర్పంచులు శారద–లింగారెడ్డి, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

జగిత్యాల, నవంబర్ 16: పట్టణంలోని శ్రీచైతన్య డిగ్రీ కళాశాలలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ శాఖ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ బ్రాంచ్ సౌజన్యంతో శనివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ వెంకటరాజు రెడ్డి, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు బోయిని పద్మాకర్, ప్రాంత గో రక్ష టోలి ప్రముఖ్ ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి, జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్, నగర అధ్యక్షుడు జిట్టవేణి అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

'విజయవంతం చేయాలి'

జగిత్యాల రూరల్, నవంబర్ 16: జిల్లా కేంద్రంలోని శివసాయి రెసిడెన్షియల్ హాల్లో ఆదివారం మాల అనుబంధ కులాల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు జేఏసీ జిల్లా చైర్మన్ నకుమల్ల లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షుడు కారంగుల వసంతరావు పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆత్మీయ సమ్మేళనానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం, మాజీ మంత్రి సుద్దాల దేవయ్య, మాలల జేఏసీ రాష్ట్ర నాయకుడు మందల భాస్కర్ హాజరవుతారని తెలిపారు. జిల్లాలోని మేధావులు, నాయకులు, కళాకారులు, మాల కులస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

బావిని పూడ్చిన అధికారులు

కొడిమ్యాల, నవంబర్ 16: మండలంలోని నాచుపల్లి నుంచి జేఎన్‌టీయూ కళాశాల వెళ్లే దారిలో ములమలుపు వద్ద ప్రమాదకరంగా ఉన్న బావిని శనివారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరిశీలించారు. ఈ క్రమంలో బావిని తహసీల్దార్ రమేశ్, మల్యాల సీఐ నీలం రవి, ఎస్ఐ సందీప్, ఎంపీడీవో స్వరూప పూడ్చారు.

ధర్మపురిలో భక్తుల రద్దీ

ధర్మపురి, నవంబర్ 16: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు గోదావరిలో స్నానాలాచరించి సంకల్పాది పూజలు జరిపించుకున్నారు. గోదావరిలో కార్తీక దీపాలను వదిలారు. అనంతరం ప్రధాన ఆలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో స్వామివారలను దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే, స్వామి వారిని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి దర్శించుకున్నారు.